ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 37 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు : 3 + https:www.prajarepublic.com + వెల - 1/-
బుధవారం 11 సెప్టెంబర్ 2024
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# ఆక్రమణలు వదిలి గౌరవంగా తప్పుకోండి : సీఎం రేవంత్ రెడ్డి

**కొందరు పెద్దలు ప్రాజెక్టుల వద్ద ఫాంహౌస్లు కడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.**

హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: కొందరు పెద్దలు ప్రాజెక్టుల వద్ద ఫాంహౌస్లు కడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ పోలీసు అకాడమీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "ఫాంహౌస్ల నుంచి నుంచి వచ్చే డ్రైనేజీని గండిపేటలో కలుపుతున్నారు. నాలాల ఆక్రమణలతో ఉప్పెనలా వరదలు వస్తున్నాయి. దీంతో పేదల ఇళ్లు మునుగుతున్నాయి. చెరువులను ఆక్రమణల నుంచి విడిపించేందుకే హైడ్రాను ఏర్పాటు చేశాం. ఆక్రమణలు వదిలి గౌరవంగా తప్పుకోండి. వాటిని కూల్చే బాధ్యత తీసుకుంటాం. కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా.. కోర్టుల్లో కొట్లాడతాం. హైదరాబాద్ కాలుష్యం నల్గొండకు చేరుతోంది. ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం. ఇక్కడి పరివాహక ప్రాంతంలో పేదల ఆక్రమణలు ఉన్నాయి. వారి పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుంది. మూసీ వెంట ఉన్న 11 వేల మంది బాధితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తాం.




## టీజీపీఎస్సీపై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవు

గత ప్రభుత్వ హయాంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తెలంగాణలో డిసెంబర్ 3న ప్రజాపాలన ఆవిర్భవించింది. కాంగ్రెస్ వచ్చాక 30 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించాం. మరో 35 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చాం. టీజీపీఎస్సీపై నిరుద్యోగులకు ఎలాంటి అనుమానాలు లేవు. గతంలో ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురు చూసే పరిస్థితి. ప్రస్తుత ప్రభుత్వం నోటిఫికేషన్లు వరుసగా ఇస్తోంది. నిరుద్యోగుల వినతి ప్రకారం గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేశాం. సైబర్, గంజాయి నేరాలను ఉక్కుపాదంతో అణచివేయాలి. త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో వ్యసనాలకు తావు లేదు. కులవృత్తులతో పాటు చేతి వృత్తులను బలోపేతం చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపించాం. రైతులు ఆత్మగౌరవంతో తల ఎత్తుకునేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# సీఎం రేవంత్‌తో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ భేటీ

- సీఎం రేవంత్‌తో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి చెక్కు అందజేత
- పవన్‌ను అభినందించిన సీఎం రేవంత్





హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో రేవంత్‌ను కలిశారు. ఇటీవల తెలంగాణ వరద బాధితులను ఆదుకునేందుకు సీఎం సహాయనిధికి పవన్ రూ. కోటి విరాళం ప్రకటించగా.. అందుకు సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పవన్‌ను సీఎం రేవంత్ శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అనంతరం వరద సహాయక చర్యలతో పాటు ఇరు రాష్ట్రాల అభివృద్ధిపై కాసేపు చర్చించారు. కాగా, ఇటీవల కురిసిన భారీ వర్షాలు రెండు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. వరద బీభత్సం కారణంగా లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇళ్లూ వాకిలి వరదల్లో కొట్టుకుపోయి కట్టుబట్టలతో రోడ్డుపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా 33 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో వరద బాధితులకు సాయం అందించేందుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ముందుకు వస్తున్నారు. ఎవరికి తోచిన విధంగా వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ సీఎం సహాయనిధికి పవన్ రూ.కోటి విరాళం ప్రకటించగా.. అందుకు సంబంధించిన చెక్కును అందించారు.

# జగన్ పాస్ పోర్టు పునరుద్ధరణపై హైకోర్టు తీర్పు

**వైకాపా అధ్యక్షుడు జగన్ పాస్ పోర్టు పునరుద్ధరణ విషయంలో హైకోర్టు తీర్పు వెలువరించింది.**

అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: వైకాపా అధ్యక్షుడు జగన్ పాస్పోర్టు పునరుద్ధరణ విషయంలో హైకోర్టు తీర్పు వెలువరించింది. రెన్యువల్‌కు ఏడాది మాత్రమే అనుమతిస్తూ గతంలో కిందికోర్టు ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఐదేళ్లు రెన్యువల్ చేసేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. విజయవాడ ప్రత్యేక కోర్టు విధించిన పూచీకత్తు షరతు రద్దుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రత్యేక కోర్టు విధించిన షరతులను రద్దు చేయాలంటూ హైకోర్టులో జగన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు నేడు తీర్పు వెలువరించింది.




# ఏలేరు వరద ఉద్ధృతిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష

ఏలేరు వరద ఉధృతిపై కాకినాడ కలెక్టర్, అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు.



అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: ఏలేరు వరద ఉద్ధృతి పై కాకినాడ కలెక్టర్, అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. వరద పరిస్థితి పై ఫోనులో వివరాలు తెలుసుకున్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా 62 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. గండ్లు పడి రోడ్లపై నీటి చేరికతో రాకపోకలకు అంతరాయం కలిగిందన్నారు. ఏలేరు వరద ఉద్ధృతి క్రమంగా తగ్గుముఖం పడుతోందని డిప్యూటీ సీఎంకు కలెక్టర్ వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, పాలు అందించాలని పవన్ ఆదేశించారు.

## కిర్లంపూడి మండలంలో తీవ్ర నష్టం

కాకినాడలో ఏలేరు వరద క్రమంగా తగ్గుతోంది. పలుచోట్ల ఇళ్లు ఇంకా జల దిగ్బంధంలోనే ఉన్నాయి. ఏలేశ్వరం, జగ్గంపేట, కిర్లంపూడి, గొల్లప్రోలు మండలాల్లో పంటలు నీటమునిగాయి. పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట మండలాల్లో పంట నష్టం జరిగింది. జిల్లాలో అత్యధికంగా కిర్లంపూడి మండలంలో తీవ్ర పంట నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. కిర్లంపూడి మండలం భూపాలపట్నంలో వరదలో సుబ్బారావు అనే వ్యక్తి గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టుకు గోదావరి వరద పెరుగుతోంది. స్పిల్వే ఎగువన 33.64 మీటర్లు, దిగువన 25.25 మీటర్ల నీటిమట్టం నమోదైంది. 48 గేట్ల ద్వారా 12,20,318 క్యూసెక్కుల గోదావరి వరదను దిగువకు విడుదల చేస్తున్నారు.

# బుడమేరు గండ్లు పూడ్చటానికి ఒక యుద్ధమే చేశాం: సీఎం చంద్రబాబు

**ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జిల్లాల పర్యటనకు వెళ్లారు. ఏలూరు జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు.**



ఏలూరు, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జిల్లాల పర్యటనకు వెళ్లారు. ఏలూరు జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. కొల్లేరు పరివాహక ప్రాంతాలను విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు. రోడ్డు మార్గంలో తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరదలపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో ఎకరాకు రూ.10 వేలు పరిహారం చెల్లించనున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. గతంలో బుడమేరుకు గండ్లు పడితే వైకాపా ప్రభుత్వం పూడ్చలేదని సీఎం చంద్రబాబు విమర్శించారు. "వైకాపా పాలనలో బుడమేరును ఆక్రమణలకు గురి చేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు చేసి.. అక్రమ కట్టడాలకు అనుమతులిచ్చారు. తప్పుడు బిల్లులతో డబ్బును కాజేశారు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలే ఎక్కువ నష్టపోతారు. మంత్రి నిమ్మల రామానాయుడు బుడమేరు వద్ద 5 రోజులు ఉండి గండ్లు పూడ్చారు కాబట్టే విజయవాడకు వరద తగ్గింది. ప్రకాశం బ్యారేజీ వద్ద పడవలు వదిలింది వైకాపాకు చెందిన వారే. పడవలు వదిలిపెట్టి తెలియనట్లు వ్యవహరిస్తున్నారు. అక్కడికి వచ్చినవి అక్రమ ఇసుక వ్యాపారం చేసిన పడవలే.



## విజయవాడలో సాధారణ పరిస్థితులకు 10 రోజులు పట్టింది

నేరాలు చేసే వ్యక్తులు.. ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వైకాపా మొత్తం దోచేసింది. అప్పులు మిగిల్చారు.. వాటిని భర్తీ చేస్తున్నాం. ఖాళీ ఖజానాతో అభివృద్ధి ఆగిపోయింది. ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవు.. అయినా నెట్టుకుంటూ వస్తున్నాం. కృష్ణా నదికి ఊహించని విధంగా వరద వచ్చింది. గత ప్రభుత్వ తప్పిదాలతో విజయవాడ అతలాకుతలమైంది. దీంతో బుడమేరుకు గండ్లు పడ్డాయి. తెదేపా హయాంలో మంజూరు చేసిన నిధులనూ పక్కన పెట్టారు. ఎక్కడా ఒక డ్రెయిన్, కాలువ తవ్విన పాపాన పోలేదు. గత ఐదేళ్ల దుర్మార్గ పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయి. పనిచేసే వ్యక్తులు పనిచేయడం మానేశారు. విజయవాడలో సాధారణ పరిస్థితులు రావడానికి 10 రోజులు పట్టింది. బుడమేరు గండ్లు పూడ్చటానికి ఒక యుద్ధమే చేశాం. ఆర్మీ వాళ్లే మావల్ల కాదని చేతులెత్తేశారు. మా మంత్రులు దగ్గరుండి గండ్లు పూడ్పించారు. ప్రకాశం బ్యారేజీ కొట్టుకుపోతే లంక గ్రామాలు ఏమైపోతాయి? అప్పుడు బాబాయిని చంపి నెపం నెట్టారు.. ఇప్పుడు బోట్లతో విధ్వంసం సృష్టించాలని కుట్ర పన్నారు. నేరాలు చేసే వారు ప్రజా జీవితంలో ఉంటే ఇలానే ఉంటుంది. నేరస్థులు రాజకీయ ముసుగు వేసుకున్నారు" అని చంద్రబాబు విమర్శించారు.

## వరద బాధితులకు తెలంగాణ పోలీసులు రూ.11 కోట్ల విరాళం

తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం పోలీసులు ఒకరోజు జీతాన్ని విరాళంగా ఇచ్చారు.




హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం పోలీసులు ఒకరోజు జీతాన్ని విరాళంగా అందజేశారు. మొత్తం రూ.11.06 కోట్లు ఇచ్చారు. దీనికి సంబంధించిన చెక్కును సీఎం రేవంత్రెడ్డికి డీజీపీ జితేందర్ అందజేశారు. తెలంగాణ పోలీసు అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్కు హాజరైన సీఎంకు డీజీపీ చెక్కు అందించారు.

## వాల్మీకి స్కామ్ డబ్బులే కాంగ్రెస్ లోక్సభ ఎన్నికల్లో వాడింది: కేటీఆర్

**వాల్మీకి స్కామ్ డబ్బులే కాంగ్రెస్ లోక్సభ ఎన్నికల్లో వాడిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.**



హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: వాల్మీకి స్కామ్ డబ్బునే లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ వాడిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. "గిరిజనులకు వెచ్చించే సొమ్మును కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి వాడింది. నిధులు వినియోగించుకున్న నేతలను శిక్షించాలి. వాల్మీకి స్కామ్లో కర్ణాటక మాజీ మంత్రి నాగేంద్ర సూత్రధారి. ఆయన్ను కీలక సూత్రధారిగా ఛార్జ్ షీట్ లో ఈడీ తెలిపింది. కాంగ్రెస్ మంత్రి చేతుల మీదుగా రూ.187 కోట్లు దారి మళ్లింది. దారి మళ్లిన సొమ్ము తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వాడింది. వాల్మీకి స్కామ్ నిందితుడు సత్యనారాయణ.. హైదరాబాద్కు చెందిన బిల్డర్. ఇద్దరు రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు ఆయన సన్నిహితుడు. సత్యనారాయణ వ్యాపారంలో ఇక్కడి కాంగ్రెస్ నేతల భాగస్వామ్యం ఉంది. వాల్మీకి స్కామ్ నిజానిజాలను దర్యాప్తు సంస్థలు నిగ్గుతేల్చాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## గచ్చిబౌలిలో రేవ్ పార్టీ భగ్నం.. నిందితుల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగులు

నగరంలోని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో రేవ్ పార్టీని మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు భగ్నం చేశారు.


హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: నగరంలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గెస్ట్ హౌస్లో రేవ్ పార్టీని మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు భగ్నం చేశారు. 18 మంది యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రభుత్వ, సాఫ్ట్వేర్ ఉద్యోగులు, సినీరంగానికి చెందిన వారు ఉన్నారు. నిందితుల నుంచి గంజాయి ప్యాకెట్లు, ఇ-సిగరెట్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



### రోడ్డు ప్రమాదంలో ఏడుగురి మృతి

# చంద్రబాబు, పవన్ దిగ్భ్రాంతి

**తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిలకావారిపాకలు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.**





అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిలకావారిపాకలు వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏడుగురు కూలీలు ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందని చంద్రబాబు అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం తెలిపారు. ఈ ఘటన బాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జీడిపిక్కలు రవాణా చేసే వాహనం బోల్తాపడటంతో అందులో ఉన్న జట్టు కార్మికులు చనిపోయినట్లు సమాచారం అందిందని తెలిపారు. కష్టజీవులు ప్రమాదంలో చనిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు పవన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలను తగిన విధంగా ఆదుకుంటుందని చెప్పారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## ఖైరతాబాద్ గణేశుడి వద్ద 280 జంటలతో రుద్రహోమం

- వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖైరతాబాద్ లోని సప్తముఖ మహాశక్తి గణపతి వద్ద లక్ష్మీ గణపతి రుద్ర హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఖైరతాబాద్ లోని సప్తముఖ మహాశక్తి గణపతి వద్ద లక్ష్మీ గణపతి రుద్ర హోమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఖైరతాబాద్ బడా గణేష్ 70వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 280 జంటలతో 70 హోమ గుండాల మధ్య ఈ లక్ష్మీ గణపతి రుద్ర హోమం చేశారు. కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఈ హోమం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.







## ఏపీలో వరద నష్టంపై కేంద్ర బృందం అధ్యయనం..

### శాఖల వారీగా వివరించిన అధికారులు

**ఆంధ్రప్రదేశ్లో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టంపై కేంద్ర బృందం అధ్యయనం ప్రారంభించింది. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో రాష్ట్ర అధికారులతో సమావేశం నిర్వహించింది.**

అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: ఏపీలో భారీ వర్షాలు, వరదల నష్టంపై కేంద్రవ బృందం అధ్యయనం ప్రారంభించింది. ఇప్పటికే వరద నష్టంపై అధికారులు ప్రాథమిక నివేదిక రూపొందించారు. వరద పరిస్థితి, జరిగిన నష్టానికి సంబంధించి తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కేంద్ర బృందం సమావేశమైంది. శాఖల వారీగా జరిగిన నష్టాన్ని అధికారులు వివరించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా 7 జిల్లాలు ప్రభావితమ–య్యాయని కేంద్ర బృందానికి అధికారులు తెలిపారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు,



పశ్చిమగోదావరి జిల్లాల్లో ప్రభావం ఉందని వివరించారు. బుడమేరు కారణంగా ముంపునకు గురైన విజయవాడ నగరం పరిస్థితిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వరద సహాయక, పునరావాస చర్యలపై నివేదిక అందజేశా–ారు. వరదలు, భారీ వర్షాల ధాటికి 32 వార్డులు, 161 సచివాలయాల పరిధిలోని ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నౌకాదళం, వాయుసేన హెలికాప్టర్లతో సహాయక చర్యలు చేపట్టామని వివరించారు. త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరించామని, పారిశుద్ధ్య పనులు చేపట్టామన్నారు. డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా బాధిత ప్రజలకు ఆహారం, తాగునీరు, పాలు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశామన్నారు. భారీగా వ్యవసా–య, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల వీడియోలను, ఫొటోలను కేంద్ర బృందం ఎదుట అధికారులు ప్రదర్శించారు.

## భద్రాచలం వద్ద వరద ఉధృతిపై అప్రమత్తంగా ఉండాలి : మంత్రి తుమ్మల ఆదేశాలు



భద్రాచలం, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఇక్కడి వరద ఉద్ధృతిని పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీరు బయటకు తోడే ప్రక్రియ, గోదావరి కరకట్ట వద్ద వరద ఉద్ధృతి, కొత్త కరకట్ట నిర్మాణపనులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నీటి పారుదల, పంచాయతీ, ఆర్అండ్బి, అగ్రికల్చర్, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు. వరదల కారణంగా ఎదురయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. గోదావరిలో నీటి ప్రవాహం 50 అడుగులు దాటి ప్రవహిస్తున్నందున ఎప్పటికప్పుడు వరద ఉద్ధృతిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రకాశం బ్యారేజీ వద్ద కొనసాగుతున్న పడవల తొలగింపు ప్రక్రియ

- ప్రకాశం బ్యారేజీ వద్ద అడ్డుపడిన ఐదు పడవల తొలగింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. గేట్ల వద్ద చిక్కుకున్న భారీ పడవలను క్రేన్లతో తీయడం సాధ్యం కాకపోవడంతో ముక్కలు చేసి తొలగించాలని అధికారులు నిర్ణయించారు.




విజయవాడ, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద అడ్డుపడిన ఐదు పడవల తొలగింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. గేట్ల వద్ద చిక్కుకున్న భారీ పడవలను క్రేన్లతో తీయడం సాధ్యం కాకపోవడంతో ముక్కలు చేసి తొలగించాలని అధికారులు నిర్ణయించారు. నిన్న భారీ క్రేన్లతో బోట్లను తొలగించేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. ఒక్కొక్కటి 40 టన్నుల బరువు ఉండటంతో అది సాధ్యపడలేదు. దీంతో నది లోపలికి దిగి పడవలను గ్యాస్ కట్టర్లతో ముక్కలు చేసే డైవింగ్ టీంలను అధికారులు రంగంలోకి దించారు. విశాఖ నుంచి వచ్చిన పదిమంది డైవింగ్ సభ్యుల బృందం బుధవారం ఉదయం ప్రకాశం బ్యారేజీ వద్దకు చేరుకుని పనులు ప్రారంభించింది. ఆధునిక పరికరాలతో నది లోపలికి వెళ్లి భారీ పడవలను రెండు ముక్కలు చేసే పని ప్రారంభించారు. గతంలో పులిచింతల వద్ద గేటు కొట్టుకుపోయినప్పుడూ అలాగే పలు చోట్ల ఈ తరహా పనులు సమర్థవంతంగా చేసిన అనుభవం ఉన్న సీలయన్ సంస్థకు చెందిన డైవింగ్ టీం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టింది. ఆక్సిజన్ సిలిండర్లను తగిలించుకుని స్కోబా డైవింగ్ చేస్తూ నదిలో 12 అడుగులు లోపలికి వెళ్లిన సభ్యులు కట్టర్లతో బోట్లను ముక్కలుగా కోస్తున్నారు. పది మంది సభ్యుల్లో ఒక్కో విడతలో ఇద్దరు చొప్పున వెళ్లి గంటపాటు కటింగ్ చేయనున్నారు. సాయంత్రానికి ఒక పడవను తొలగించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద రెస్క్యూ పనులను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి వేగంగా పడవలను తొలగించాలని ఇంజినీర్లు, అధికారులను ఆదేశించారు. రోజుకు ఒక బోటు చొప్పున కనీసం 3 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు మంత్రికి వివరించారు.

## ఇప్పటివరకు 262 అక్రమ నిర్మాణాలు కూల్చివేశాం: హైడ్రా

అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా.. ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకు పైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.



హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: అన్యక్రాంతమైన ప్రభుత్వ భూములను, చెరువులను పరిరక్షించేందుకు రంగంలోకి దిగిన హైడ్రా.. ఆక్రమణదారుల నుంచి ఇప్పటి వరకు వంద ఎకరాలకు పైగా స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 23 ప్రాంతాల్లో 262 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి 111.72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. హైడ్రా గత రెండు నెలలుగా చెరువులు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను ఎక్కడా ఉపేక్షించకుండా నేలమట్టం చేస్తోంది. రామ్నగర్ మణెమ్మ గల్లీలో 3, గగన్ పహాడ్ అప్పా చెరువులో 14, అమీన్పూర్ పెద్ద చెరువు పరిధిలో 24, మాదాపూర్ సున్నం చెరువులో 42, దుండిగల్ కత్వా చెరువు పరిధిలో 13 అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు హైడ్రా వెల్లడించింది. అత్యధికంగా అమీన్పూర్లో 51 ఎకరాలు, మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. హైడ్రాకు ఐపీఎస్ అధికారి రంగనాథ్ కమిషనర్గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. దీనికి ప్రత్యేక పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ డీజీపీ కార్యాలయం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులు ఆక్రమణల కూల్చివేత కోసం పనిచేయనున్నారు. దీంతో హైడ్రా చర్యలు వేగవంతం కానున్నాయి.

## ఉధృతంగా కొల్లేరు.. ఆందోళనలో లంకలు

- కొల్లేరుకు వరద ఉద్ధృతి పెరగడంతో లంక గ్రామాల్లో ఆందోళన నెలకొంది. 8 రోజులుగా లంక గ్రామాలు వరదలోనే ఉన్నాయి.



మండవల్లి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: కొల్లేరుకు వరద ఉద్ధృతి పెరగడంతో లంక గ్రామాల్లో ఆందోళన నెలకొంది. 8 రోజులుగా లంక గ్రామాలు వరదలోనే ఉన్నాయి. పెద ఎడ్లగాడి వంతెన వద్ద సోమవారం 3.41 మీటర్లు ఉన్న వరద.. మంగళవారానికి 3.46 మీటర్లకు చేరింది. కొల్లేరులో నీరు పెరగడంతో మండవల్లి, కైకలూరు, పెదపాడు, ఏలూరు రూరల్, ఆకివీడు, ఉంగుటూరు, దెందులూరు మండలాల్లోని సాధారణ గ్రామాల్లోకీ నీరు వచ్చింది. ఆటపాక పక్షుల కేంద్రంలోని 274 ఎకరాల చెరువు కొల్లేరులో కలిసిపోయింది. కొల్లేరు ఇలవేల్పు పెద్దింట్లమ్మ ఆలయానికి కైకలూరు, దెందులూరు నుంచి మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. ఏలూరు–కైకలూరు ప్రధాన రహదారిపై నుంచి 3.5 అడుగుల ప్రవాహం ఉండటంతో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. మండవల్లి మండలంలోని పెనుమాకలంక, నందిగామ లంక, ఇంగిలిపాక లంక, నుచ్చుమిల్లి, తక్కెళ్లపాడు, పులపర్రు, కొవ్వాడ లంక, మణుగునూరు, కైకలూరు మండలం శృంగవరప్పాడు, పందిరిపల్లిగూడెం, కొట్టాడ, నత్తగుల్లపాడు, ఏలూరు రూరల్ మండలం కోమటిలంక, గుడివాకలంక, పైడిచింతపాడు, పెదపాడు మండలం గ్రామాల్లో వరద 4 అంగుళాల వరకు పెరిగింది. లంక గ్రామాల రవాణా మార్గాలు పూర్తిగా ప్రవాహంతో నిండిపోయాయి. నిత్యావసరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాటు పడవలపై వెళ్లి సరకులు తీసుకురావాల్సిన పరిస్థితి ఉంది.

## జగన్‌కు 11 సీట్లు ఎందుకిచ్చామా అని ప్రజలు బాధపడుతున్నారు: మంత్రి అనగాని

- విపత్కర పరిస్థితుల్లో జగన్ తీరు చూసి 11 సీట్లైనా ఎందుకు ఇచ్చామని ప్రజలు బాధపడే పరిస్థితి కనిపించిందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు.



అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: విపత్కర పరిస్థితుల్లో జగన్ తీరు చూసి 11 సీట్లైనా ఎందుకు ఇచ్చామని ప్రజలు బాధపడే పరిస్థితి కనిపించిందని ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ఆయన ఫేక్ పెరిగి.. అసత్యాలతో రాజకీయ జీవితం సాగిస్తున్నారని విమర్శించారు. ఈ విషయం రోజూ రుజువు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. "దేశంలో సీఎంగా పనిచేసినా ఏ ఒక్కరూ ఇంత నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పలే–రు.. బురద రాజకీయం చేయలేరు. బుడమేరు, డైవర్షన్ కెనాల్, రెగ్యులేటర్ ఎక్కడున్నాయి? గండ్లు ఎప్పుడు.. ఎక్కడ పడ్డాయి? కృష్ణా నది ప్రవాహాలు ఎలా వచ్చాయనే కనీస అవగాహన కూడా లేకుండా జగన్ మాట్లాడుతున్నారు. ఒక ఫేక్ను పట్టుకుని అదే నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. తెదేపా కార్యాలయంపై దాడిని కూడా సమర్థించుకునే నీచమైన వ్యక్తి. ప్రజలు కష్టాల్లో ఉంటే పంటలను దగ్ధం చేసిన చరిత్ర ఉన్నవారి వద్దకు వెళ్లడం జగన్కే చెల్లింది. 6 లక్షల మంది వరదలో చిక్కుకునేందుకు కారణం జగన్ చేసిన పాపాలే. దానికి ఆయన క్షమాపణలు చెప్పాలి" అని సత్యప్రసాద్ డిమాండ్ చేశారు.

## ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్‌కు రాజకీయాలు కావాలా? : మంత్రి రాంప్రసాద్ రెడ్డి

- విపత్తుల సమయంలో అందరూ సహాయం చేస్తుంటే వైకాపా నేతలు మాత్రం రాజకీయాలు చేస్తున్నారని ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు.



మంగళగిరి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: విపత్తుల సమయంలో అందరూ సహాయం చేస్తుంటే వైకాపా నేతలు మాత్రం రాజకీయాలు చేస్తున్నారని ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రకాశం బ్యారేజీని పడవలతో కూల్చేయాలని కుట్ర పన్నారని ఆరోపించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్‌కు రాజకీయాలు కావాల్సి వచ్చిందా? స్వాతంత్ర్య సమరయోధుడు జైలులో ఉన్నట్లు నందిగం సురేష్‌ను పరామర్శించారు. గత 10 రోజులుగా సీఎం చంద్రబాబు విజయవాడలోనే ఉన్నారు. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. బెంగళూరు ప్యాలెస్లో కూర్చొనే జగన్కు ప్రజల కష్టాలేం తెలుస్తాయి" అని రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## వారితో నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది : సాయిదుర్గా తేజ్

- విజయవాడ వాంబే కాలనీలో వరద బాధితులను సినీ నటుడు సాయి దుర్గా తేజ్ పరామర్శించారు. వాంబే కాలనీలో అమ్మ ప్రేమ ఆదరణ సంస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



విజయవాడ, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: విజయవాడ వాంబే కాలనీలో వరద బాధితులను సినీ నటుడు సాయి దుర్గా తేజ్ పరామర్శించారు. వాంబే కాలనీలో అమ్మ ప్రేమ ఆదరణ సంస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో వరద బాధిత వృద్ధుల సహాయార్థం రూ.2 లక్షల చెక్కును అందించారు. వరద బాధితులను పరామర్శించేందుకు విజయవాడకు వచ్చానని, వరద ముప్పు నుంచి అందరూ త్వరగా కోలుకోవాలని దుర్గమ్మను దర్శించుకుని ప్రార్థించానని చెప్పారు. బాధితులను ఆదుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. భారీ వర్షాలు, వరదలపై అప్రమత్తత, బాధితులను రక్షించేందుకు చేపట్టిన చర్యలపై ప్రభుత్వ స్పందన బాగుందన్నారు. ప్రభుత్వం తగిన రీతిలో స్పందిస్తున్నందుకు హర్షం వ్యక్తంచేశారు. కాలనీలో అమ్మ ప్రేమ ఆదరణ సంస్థ వృద్ధాశ్రమంతో ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. వృద్ధాశ్రమం అభివృద్ధికి సాయంచేస్తానన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్

# వినాయక మంటపంలో పబ్బతి వేణుగోపాల్ దంపతులకు సన్మానం



నంద్యాల, సెప్టెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని పద్మావతి నగర్ నందలి పిఏవి టవర్స్ అపార్ట్మెంట్ నందు వినాయక మండపంలో అపార్ట్మెంట్ వాసులు వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని ఉత్సవాలలో సహాయ సహకారాలు అందించిన పిఏవి గ్రూప్ చైర్మన్ పబ్బతి వేణుగోపాల్ సతీమణి ప్రముఖ అడ్వకేట్ అపర్ణ దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యుడు పసుపుల రవి మాట్లాడుతూ పట్టణంలో సేవా కార్యక్రమంలో పబ్బతి వేణుగోపాల్ ఎప్పుడు ముందు వరుసలో ఉండి ఆర్థిక సాయం చేస్తుంటాడని కొనియాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

# చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1906: మహాత్మా గాంధీ దక్షిణ ఆఫ్రికా లో సత్యాగ్రహం ప్రారంభించాడు.
- 1895: స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది వినోబా భావే జననం (మ. 1982).
- 1915: భారతదేశ కళాకారిణి, రచయిత్రి పుపుల్ జయకర్ జననం (మ. 1997).
- 1947: సాహితీకారుడు దువ్వూరి రామిరెడ్డి మరణం (జ. 1895).
- 1948: 20వ శతాబ్దానికి చెందిన రాజకీయనాయకుడు ముహమ్మద్ అలీ జిన్నా మరణం (జ. 1876).
- 1983: ఆకాశవాణి ప్రయోక్త, తెలుగు నటుడు ప్రయాగ నరసింహశాస్త్రి మరణం (జ. 1909).
- 1987: ఆధునిక హిందీ కవయిత్రులలో ఒకరైన మహాదేవి వర్మ మరణం (జ. 1907).
- 2001: ఆల్కాయిదా ఉగ్రవాదులు అమెరికా లోని నాలుగు ప్రధాన పట్టణాలలో విమానాలను ఉపయోగించి ఉగ్రవాదాన్ని ప్రదర్శించారు.



గాంధీ ఉప్పు మార్చి, 1930 మార్చిలో



గాంధేయవాది వినోబా భావే



రచయిత్రి పుపుల్ జయకర్



సాహితీకారుడు దువ్వూరి రామిరెడ్డి



రాజకీయనాయకుడు ముహమ్మద్ అలీ జిన్నా



మహాదేవి వర్మ





విమానాలను ఉపయోగించి ఉగ్రవాదాన్ని ప్రదర్శన

# మొదటి వినాయకుని నిమజ్జనం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 11: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారు. బుధవారం వినాయక పండగ ఐదవ రోజు కావడంతో నిమజ్జనానికి సన్నద్ధమయ్యారు ఈ సందర్భంగా నంద్యాల స్థానిక చిన్న చెరువు నందు మొదటి విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిఎన్ఎండి ఫరూక్ నిమర్జనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ డప్పులు, మేళ తాళాలు, రంగులు, బాణాసంచా, గణపతి పప్పా మోరియా అంటూ నిమజ్జనానికి పయనమయ్యారని నంద్యాల చిన్న చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనానికి పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారన్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చెరువు కట్ట వెంబడి బారీకేడ్లు ఏర్పాటు చేశారని వినాయక విగ్రహాలను ప్రజలు వాహనాలలో చెరువు కట్ట వద్దకు తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ భాషా , మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిషా , టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు , రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి , గణేష్ కేంద్ర కమిటీ సభ్యులు గంగిశెట్టి విజయ్ కుమార్ , కౌన్సిలర్లు గంగిశెట్టి శ్రీధర్, శ్యామ్ సుందర్ లాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెలం బాబు, నిమ్మకాయల సుధాకర్, మేడ మురళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ప్రారంభం అయిన గణేష్ నిమజ్జన మహోత్సవ కార్యక్రమం



నంద్యాల క్రైం, సెప్టెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల చెరువు కట్ట వద్ద గణేష్ ఘాట్‌లో మొదటి విగ్రహం నిమర్జన కార్యక్రమంలో ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పాల్గొన్నారు. వినాయక నిమజ్జన కార్యక్రమం శాంతి యుతంగా భక్తి ఆధ్యాత్మికతతో సాగాలని ఆయన అన్నారు. గణనాధుడి నిమర్జనం కు ఎలాంటి డిజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ యుగంధర్ బాబు, సిఐలు మోహన్ రెడ్డి, ఎరిషా వలి, నంద్యాల ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్తా, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ..

## మలేసియాని చిత్తు చేసిన భారత్

ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో భారత్ వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. బుధవారం మలేసియాని 8–1 తేడాతో ఓడించింది.



చైనాలో జరుగుతున్న ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ జట్టు వరుస విజయాలను నమోదు చేస్తోంది. తొలి మ్యాచ్లో చైనాని 3–0తో మట్టి కరిపించి.. ఆ తర్వాత జపాన్ని 5–1తో చిత్తు చేసిన భారత్.. ప్రస్తుతం మలేసియాని 8–1 తేడాతో ఓడగొట్టి మూడో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత్ తరపున రాజ్కుమార్ పాల్ (3వ, 25వ, 33వ నిమిషం), అరైజీత్ సింగ్ హుందాయ్ (6వ, 39నిమిషం), పెనాల్టీ కార్నర్ ద్వారా జుగ్రాజ్ సింగ్ (7వ నిమిషం), హర్మన్ప్రీత్ సింగ్ (22వ నిమిషం), ఉత్తమ్ సింగ్ (40వ నిమిషం) గోల్స్ చేశారు. మలేసియా తరపున అనౌల్ అఖిముల్లా (34వ నిమిషం) గోల్ చేశాడు. అయితే.. ఈ మ్యాచ్ తొలి మూడు క్వార్టర్స్లో రాజ్ కుమార్ హ్యాట్రిక్ కొట్టగా, మొదటి, మూడో క్వార్టర్స్లో హుందాయ్ బంతిని గోల్ పోస్ట్లోకి పంపాడు. పెనాల్టీ కార్నర్ నుంచి హర్మన్ప్రీత్ సింగ్, జుగ్రాజ్ సింగ్ స్కోర్లోట్లోకి ప్రవేశించగా.. ఉత్తమ్ ఎనిమిది, చివరి గోల్ను సాధించాడు. దీంతో మలేసియా మూడు మ్యాచ్లు ఆడగా రెండు మ్యాచ్లు ఓడి.. మరోటి డ్రా చేసుకుంది. ఇదిలా ఉండగా.. సెప్టెంబర్ 12న భారత్ దక్షిణ కొరియాతో తలపడనుంది.

## 'ఆహా'లోకి 'ఆహా'.. శోభిత 'లవ్, సితార' నేరుగా ఓటీటీలో





ఇతర భాషల్లో మెప్పించిన సినిమాలను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంటుంది ఓటీటీ సంస్థ 'ఆహా'. ఇప్పటికే పలు చిత్రాలను అందించగా మరికొన్ని రోజుల్లో.. మలయాళ స్పోర్ట్స్ డ్రామాతో వినోదం పంచనుంది. ఆ సినిమానే సఆహస. ఇంద్రజిత్ సుకుమారన్, మనోజ్ కె. జయన్, అమిత్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు బిబిన్ పాల్ తెరకెక్కించిన చిత్రమిది. టగ్ ఆఫ్ వార్ నేపథ్యంతో రూపొందింది. వేర్వేరు పనులు చేస్తూ జీవనం సాగించే ఓ గ్రామానికి చెందిన యువకులు ఆ ఆట ద్వారా క్రేజ్ సొంతం చేసుకోవడం క్లుప్తంగా కథాంశం.

# ముఖంపై మచ్చలు, ముడతలు ఉన్నాయా.. ఈ క్రీమ్ రాయండి

కొల్లాజెన్ చర్మానికి చాలా ముఖ్యం. దీని వల్ల చర్మంపై ముడతలు పడకుండా చాలా అందంగా ఉంటుంది. మరి ఈ ఆయిల్‌ని ఇంట్లోనే ఎలా తయారుచేయాలో తెలుసుకోండి.

## ముఖంపై మచ్చలు, ముడతలు ఉన్నాయా.. ఈ క్రీమ్ రాయండి



వయసు పెరిగేకొద్దీ ముఖంపై మచ్చలు, ముడతలు వస్తుంటాయి. దీంతో స్కిన్ పెద్దవారిలా కనిపిస్తుంటుంది. దీనికి కారణం శరీరంలో కొల్లాజెన్ తగ్గడం. కొల్లాజెన్ ఉత్పత్తి సహజంగానే వయసు పెరిగేకొద్దీ తగ్గుతుంది. అలా కాకుండా ఉండాలంటే మంచి పోషకాహారం తీసుకోవాలి. అదే విధంగా కొన్ని ప్రోడక్ట్స్ వాడినా కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. అలాంటి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే ఆయిల్ గురించి తెలుసుకుందాం. దీనిని ఇంట్లోనే తయారు చేసి స్కిన్‌పై మసాజ్ చేస్తే ముడతలు తగ్గుతాయి. మరి అలాంటి ఆయిల్‌ని ఇంట్లోనే ఎలా తయారుచేయాలో తెలుసుకోండి.

### కావాల్సిన పదార్థాలు..

- ఆల్మండ్ ఆయిల్
- కొకొనట్ ఆయిల్
- అలోవెరా జెల్
- కొల్లాజెన్ పౌడర్

### తయారీ విధానం..



ముందుగా ఓ పాన్‌లో బాదం ఆయిల్, కొకనట్ ఆయిల్‌ని కలిపి వేడి చేయండి. తర్వాత వీటిని చల్లారనివ్వండి. ఇందులోనే అలోవెరా జెల్, విటమిన్ ఈ ఆయిల్, తేనెని బౌల్‌లో కలపండి. వీటన్నింటిని బాగా మిక్స్ చేయండి. తర్వాత అందులో కొల్లాజెన్ పౌడర్ వేసి క్రీమీ టెక్చర్ వచ్చేలా కలుపుతూనే ఉండండి.దీనినే ఎయిర్‌టైట్ గ్లాస్ జార్‌లో వేసి ఫ్రిజ్‌లో పెట్టండి. దీనిని రోజు డ్రై స్కిన్‌పై రాసి మసాజ్ చేయండి.

### ఎప్పుడు వాడాలి..



ఇలా తయారైన కొల్లాజెన్ ఆయిల్‌ని రోజు రాత్రి క్లీన్ చేసుకున్న ముఖానికి రాసి మసాజ్ చేసి అరగంట తర్వాత క్లీన్ చేయాలి. దీనిని రాయడం వల్ల ముఖం ప్రకాశవంతంగా, మృదువుగా మారతుంది. చర్మంపై ముడతలు, గీతలు, మచ్చలు తగ్గిపోతాయి. రెగ్యులర్‌గా రాస్తే బెనిఫిట్స్ ఉంటాయి. కొన్ని ఫుడ్స్ తినడం వల్ల కూడా కొల్లాజెన్‌ని పెంచుకోవచ్చు. ఆకుకూరలు, సిట్రస్ ఫ్రూట్స్, టమాటలు, ఫ్యాటీ ఫిష్ వంటి ఫుడ్స్‌ని తీసుకుంటే కొల్లాజెన్ పెరుగుతుంది. వీటిలో విటమిన్స్, పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుకోవచ్చు.

**గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.**

# గ్యాస్ సిలిండర్ ఎక్కువరోజులు రావాలంటే ఇలా చేయండి..

ప్రతి ఇంట్లోనూ గ్యాస్ సిలిండర్ వాడతారు. దీనిని వాడేటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.



వంట చేసేందుకు నేడు చాలా మంది వంట గ్యాస్ వాడతారు. దీనిని వాడేటప్పుడు కొన్ని విషయాలు కచ్చితంగా గుర్తుంచుకోవాలి. కొత్త కనెక్షన్ నుంచి సీజన్స్ మారే టైమ్ వరకూ దానిని ఎలా వాడాలో తెలిసి ఉండాలి. దీని వల్ల సరిగ్గా వాడుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలి.

### వంట చేసేటప్పుడు..




అదే విధంగా, గ్యాస్‌పై వంట చేసేటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి.మంచి వెంటిలేషన్ ఉండాలి. తలుపు, కిటికీలు దెరిచి ఉంచాలి. మండే పదార్థాలు దగ్గర ఉండొద్దు. బట్టలు కూడా జాగ్రత్తగా వేసుకోవాలి. సిలిండర్ వాడనప్పుడు రెగ్యులేటర్ ఆఫ్ చేయాలి. గాలి వచ్చే చోట సిలిండర్స్‌ని పెట్టాలి. సిలిండర్‌ని ఎప్పుడు కూడా పడుకోబెట్టొద్దు. నిలబెట్టాలి. సంవత్సారినికి ఓ సారి రెగ్యులేటర్, ట్యూబ్‌ని మార్చాలి.ఐఎస్ఐ సర్టిఫైడ్‌వి మాత్రమే వాడాలి. సురక్షితమైన పరికరాలను వాడాలి. సిలిండర్‌కి హాని కలిగించే పనులు చేయొద్దు.

### ఎలా పెట్టాలి..

సిలిండర్‌ని ఎప్పుడు కూడా పడుకోబెట్టొద్దు. నిలబెట్టాలి. సంవత్సారినికి ఓ సారి రెగ్యులేటర్, ట్యూబ్‌ని మార్చాలి. ఐఎస్ఐ సర్టిఫైడ్‌వి మాత్రమే వాడాలి. సురక్షితమైన పరికరాలను వాడాలి. సిలిండర్‌కి హాని కలిగించే పనులు చేయొద్దు.

### సిలిండర్ మార్చేటప్పుడు..

సిలిండర్ మీరు సరైన డీలర్ నుంచి తీసుకున్నారని గుర్తుంచుకోండి.
సిలిండర్ డెలివరీ అయినప్పుడు కంపెనీ సీల్, సిలిండర్ సరిగ్గా సీల్ చేశారో లేదోనని గుర్తుంచుకోవాలి.
సీల్ చిరిగిపోతే దానిని వాడొద్దు. సిలిండర్ లోపల డేట్‌ని చూడాలి.



ఏ అంటే జనవరి నుంచి మార్చి వరకూ అని బి అంటే ఏప్రిల్ నుంచి జూన్ వరకూ అని సి జులై నుండి సెప్టెంబర్ వరకూ అని డి అక్టోబర్ నుండి డిసెబర్ వరకూ అని అర్థం. ఉదాహారణకి డిఎఫ్‌టి-ఏ-24 తేదీ ఉంటే అది మార్చి వరకూ వాడొచ్చు అని అర్థం. డేట్ ఎక్స్‌పైర్ అయితే ఆ సిలిండర్ వాడొద్దు. వాడే ముందు సోప్ వాటర్ పూస్తే గ్యాస్ లీకేజి గురించి తెలుసుకోవచ్చు.

### ప్రమాదం జరిగినప్పుడు..



రెగ్యులేటర్ బర్నర్స్ నాబ్స్ మూసివేయండి. వెంటిలేషన్ కోసం తలుపులు, కిటికీలు తెలరవండి. లైట్స్, మంటకి కారణమయ్యే వాటిని దూరమవ్వండి. లైట్స్, కరెంట్ స్విచెస్ ఆఫ్ చేయాలి. కరెంట్‌ని డిస్‌కనెక్ట్ చేయండి. మంటకి కారణమయ్యే వాటిని దూరం పెట్టండి.

